గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఎలాంగో

క్రిమినల్ అప్పీల్ నెంబరు.604/2016

తీర్పు:

మియాపూర్ కూకట్ పల్లిలోని 4వ స్పెషల్ మేజిస్ట్రేట్ సి.సి.నెంబరు.121/2014లో 13-04-2015న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఫిర్యాది ఈ అప్పీలు దాఖలు చేశాడు.

అప్పీలుదారు సైబరాబాదు, రాజేంద్రనగర్ లోని 8వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ లోని సెక్షన్ 138 కింద ఒకటో ప్రతివాది పైన నేరారోపణ చేస్తూ ఫిర్యాదు దాఖలు చేశాడు. అది సి.సి.1423/2003గా నెంబరు అయింది.వివేకవంతుడైన మేజిస్ట్రేట్ ఒకటో ప్రతివాదికి సమన్లు జారీ చేశాడు.సమన్లు ఒకటో ప్రతివాదికి అందజేయబడ్డాయి.సమన్లు జారీ చేసినా ఒకటో ప్రతివాది విచారణకు రాకపోవడంతో వివేకవంతుడైన మేజిస్ట్రేట్ అతని పైన నాన్ బెయిల బుల్ వారంట్ (ఎన్.బి.డబ్ల్యు) జారీ చేశాడు.ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొనబడిన సి.సి.మియాపూర్ కూకట్ పల్లిలోని 4వ ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టుకు బదిలీ చేయబడి సి.సి.121/2014గా రీనంబరింగ్ చేయబడింది మరియు 1వ ప్రతివాదికి మళ్లి కొత్తగా సమన్లు జారీ చేశారు.సమన్లు జారీ అయినప్పటికీ 1వ ప్రతివాది కోర్టు విచారణకు హాజరు కాకపోవడంతో అతని పైన 27-

11-2014న ఎన్.బి.డబ్ల్యు. జారీ అయింది.విచారణ పెండింగ్ లో ఉండగా అప్పీలుదారు 2015 మార్చి 20 నుంచి ఏప్రిల్ 22 వరకు అనారోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలో ఉండడంతో కేసు విచారణ సందర్భంగా 13-04-2015న కోర్టు ముందు హాజరు కాలేదు. అప్పీలుదారు-ఫిర్యాది గానీ అతని తరపు న్యాయవాది గానీ హాజరు కాకపోవడంతో వివేకవంతుడైన స్పెషల్ మేజిస్ట్రేట్ ఫిర్యాదు కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. (వైడ్ అప్పీలో సవాలు చేయబడిన ఉత్తర్వులు). .దాన్ని సవాలు చేస్తూ, అప్పీలుదారు ఫిర్యాది ఈ అప్పీలు చేసాడు

వాదనలు విని రికార్డులలోని వివరాలను ఇతర అంశాలను వివరంగా పరిశీలించాము.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ ఒకటో ప్రతివాదికి ఎన్.బి.డబ్ల్యు.లు జారీ అయిన తర్వాత అప్పీలుదారు సమన్ల రుసుము సకాలంలోనే చెల్లించాడని మరియు అప్పీలుదారు అనారోగ్య కారణాల రీత్యా 20-03-2015 నుంచి 22-04-2015 వరకు ఆసుపత్రిలో ఉండిపోవడం వల్ల కోర్టు ముందు హాజరు కాలేకపోయాడని వివరణ ఇస్తూ అతని గైర్హాజరీ ఉద్ధేశపూర్వకంగా చేసింది కాదని నివేదించాడు.

కేసులోని అంశాలు, వివరాలు మరియు అప్పీలు తరపు న్యాయవాది వినతులు పరిశీలించిన మీదట ఈ కోర్టు పైన చెప్పబడిన సి.సి. ని పునరుద్దరణ కావించడానికే మొగ్గు చూపుతోంది.

తదనుసారం, మియాపూర్ కూకట్ పల్లి కోర్టులో 4వ స్పెషల్ మేజిస్ట్రేట్ సి.సి.

నంబరు.121/2014లో 13-04-2015 న జారీ చేసిన ఉత్తర్వులను రద్దు పరుస్తూ క్రిమినల్ అప్పీలు అనుమతించడమైనది. పర్యవసానంగా, సి.సి.నెంబరు.121/2014 పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు చేయడమైనది.ఈ అప్పీల్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే అవి పరిష్కరించబడతాయి

........................................

న్యాయమూర్తి రాజా ఎలాంగో

18 జూలై, 2016